TELTEL/12233

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 75 శుక్రవారం, జనవరి 10 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును

# ప్రారంభించిన ప్రధాని మోదీ

**భువనేశ్వర్,జనవరి 9 :** విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం




చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్‌సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు.

## తిరుపతి ఘటనపై చంద్రబాబు సీరియస్

### అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం



**తిరుపతి,జనవరి 9:** తిరుపతి తొక్కిసలాట ఘటన నేపథ్యంలో అధికారులపై సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిని వదిలే సమస్యే లేదని హెచ్చరించారు. టీటీడీ అధికా రులపైనా సీఎం సీరియస్ అయ్యారు. ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నా రని ప్రశ్నించారు. కొత్త ప్రదేశంలో పంపిణీకి సిద్ధమైనప్పుడు అధికారులు ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. పలువురు అధికారులు సీఎంకి సమాధానం చెప్పారు. డిఎస్పీ వల్లే ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. భక్తులు మొదట ప్రశాంతంగానే ఉన్నారని.. ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోకుండా డిఎస్పీ గేటు తెరవడంతో ఈ ఘటన చోటుచేసుకుందని అధికారులు సమధానమిచ్చారు. అనంతరం సీఎం బాధితులను కలిసేందుకు ఆస్పత్రికి వెళ్లారు. వాళ్ళు ఎవరో పెట్టారని మీరు కూడా అదే ఫార్ములాను పాటించడమేంటని సీఎం ఫైర్ అయ్యారు. 'ఘటన జరకముందు చేస్తే అడ్మినిస్ట్రేషన్ జరిగాక చేస్తే గుడ్ అడ్మినిస్ట్రేషన్ ఎలా అవుతుంది? టెక్నాలజీని వాడుకుని టికెట్లు ఇవ్వడం తెలియదా? జేఈవోగా మీరు చేయాల్సిన బాధ్యత గుర్తులేదా? భక్తుల రద్దీనీ దృష్టిలో పెట్టుకుని చేశారు?ఘటన తరువాతమీరుచేసింది .

# ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం

## నుంచే పోటీ చేస్తున్నా

## : కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,జనవరి 9 :** దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో.. అధికార, విపక్ష పార్టీ లు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారంటూ బీజేపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. న్యూ ఢిల్లీతోపాటు మరో స్థానం నుంచి కేజ్రీ పోటీ చేయబోతున్నారంటూ బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. బీజేపీ నేతల ఆరోపణలను ఖండించారు. తాను కేవలం ఒక్క స్థానం నుంచే పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా, న్యూ ఢిల్లీ స్థానం నుంచి కేజ్రీ వరుసగా నాలుగోసారి పోటీకి సిద్ధమయ్యారు. ఈ స్థానం నుంచి కేజ్రీవాల్‌పై బీజేపీ తరఫున మాజీ ఎంపీ పర్వేశ్ వర్మ, చేస్తున్నారు.

# ఫార్ములా కేసులో ముగిసిన కెటిఆర్ విచారణ

## ఆరున్నర గంటలపాటు విచారించిన అధికారులు

### రేవంత్ ప్రశ్నలనే ఎసిబి అడిగిందన్న కెటిఆర్

**హైదరాబాద్,జనవరి9:** ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కాగా..దాదాపు ఆరున్నర గంటలపాటు ఎసిబి అధికారులు చేసిన విచారణ ముగిసింది. ఫార్ములా కేసులో నిధుల మళ్లింపుపై కేటీఆర్‌ను విచారించేందుకు ఏసీబీ అధికారులు ఆయనను నడిపించి విచారణ కోసం తీసుకొచ్చారు. ఈ కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్ ఖాన్.. కేటీఆర్‌ను విచారించారు. ఈ విచారణను జాయింట్ డైరెక్టర్ రితి రాజ్ పర్యవేక్షించారు. విచారణను వేరే గది నుంచి చూసేందుకు కేటీఆర్ న్యాయవాది రామచంద్రరావును అనుమతించారు. ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరుకావాలని ఏసీబీ అధికారులు సూచించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో పెద్ద మొత్తంలో నిధుల చెలామణీ, అన్యాయంగా ఆర్థిక లావాదేవీలు



జరగడం వివాదంగా మారింది. ఈ వివాదంలో కేటీఆర్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విచారణకు ఎప్పుడు పిలిచినా కూడా రావాలని ఏసీబీ తెలుపగా, కేటీఆర్ వస్తానని చెప్పారు. కేటీఆర్‌కు ఈ కేసులో అనేక ఆరోపణలు వచ్చాయి, అవి నిరూపించ డానికి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కేటీఆర్‌ను ముగ్గురు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అరవింద్ కుమార్, దానకిషోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఈ విచారణ జరిగింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రాజెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్‌ఈవోకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై ఏసీబీ కేటీఆర్‌ను విచారించింది. అయితే కేటీఆర్ విచారణ సందర్భంగా న్యాయవాదికి అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. ఈ ఆదేశం ప్రకారం కేటీఆర్ విచారణను అనుసరించి, న్యాయవాది లైబ్రరీలో కూర్చోవడం ద్వారా ఏసీబీ చర్యలు తీసుకుంది. కేటీఆర్-న్యాయవాది సంభా షణలకు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

## బిల్లుకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్

### రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి



**హైదరాబాద్,జనవరి9:** 'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టరూపం దాల్చింది. గవర్నర్ ఆమోదం తెలపటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపం చుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆర్వోఆర్ - 2020 వల్ల ఎదుర్కొన్నారని అన్నారు.

### 13 నుంచి సిఎం రేవంత్ విదేశీ పర్యటన


## అనుమతించిన ఎసిబి కోర్టు



**హైదరాబాద్,జనవరి9:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు తెలంగాణ ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. జనవరి 13 నుంచి 23 వరకు విదేశీ పర్యటనకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి తన పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టును అభ్యర్థించారు. బ్రిస్బేన్, దావోస్, ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్ పర్యటనలకు వెళ్లాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇందుకోసం ఆరు నెలల పాటు తన పాస్‌పోర్టు కోరారు.

### ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

# ముగ్గురు నక్సల్స్ హతం



**ఛత్తీస్‌గఢ్, జనవరి 9 :** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం సుక్మా-బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు.

# తొక్కిసలాట ఘటనపై మంత్రుల విచారం

## ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శలు

### మృతుల కుటుంబాలకు 25 లక్షల చొప్పున పరిహారం

**తిరుపతి,జనవరి 9:** తిరుపతి తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైకుంఠ ఏకాదశికి ముందు ఇలాంటి ఘటన దురదృష్టకరమని మంత్రులు అన్నారు. తిరుపతి తొక్కిసలాటలో మృతిచెందిన వారికి ఏపీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తామని మంత్రి వెల్లడించారు. తిరుపతి ఘటనలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులను రుయా ఆస్పత్రి వద్ద రాష్ట్ర



మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, పార్థసారథి, ఆనం రామనాయణ రెడ్డి పరామర్శించారు. అనంతరం స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రులు పరామర్శించారు. ఆపై మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు భరోసా ఇచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు మంత్రి అనగాని తెలిపారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. తిరుపతి ఘటనలో కుట్ర కోణం ఉందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నామని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అలాగే బాధ్యతా రాహిత్యంగా పనిచేసిన వారిపై చర్యలు తప్పవని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఈ ఘటనలో మృతి వెల్లడించారు.

## కార్మికుల న్యాయమైన హక్కులకు యాజమాన్యం సహకరించాలి

# బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**సూర్యాపేట: (మనప్రజా ప్రతినిధి దినపత్రిక** :సూర్యాపేట జిల్లా రూరల్ కేంద్రంలో హెచ్పీసీఎల్ ఆయిల్ ట్యాంకర్ కార్మికుల చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించిన అనంతరం.... బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ చేయాల్సి ఉన్నప్పటికీ యాజమాన్య నిర్లక్ష్య వైఖరి వల్ల మూడు సంవత్సరాలు దాటినా ఇంతవరకు వేతన చేయకపోవడం శోచనీయమని, పెరుగుతున్ననిత్య జీవిత అవసర వస్తువుల ధరలు గమనంలో ఉంచుకొని తక్షణమే కార్మికులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. కార్మికులకు జీవిత భద్రత లేకపోయినప్పటికీ నమ్ముకున్న వృత్తిలోనే జీవిస్తూ ఏఐటియుసి నాయకత్వాన పనిచేస్తూ...

తమ న్యాయమైన కోర్కెల కొరకు గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నారని, ఎందుకు యాజమాన్య వారు కటిక వైఖరితో ఉన్నారని , వారు అడిగేది గొంతెమ్మకోరికలు కావని వారి కోరికలు సాధించుకునే వరకు వారి హక్కుల సాధన కొరకు ఏఐటియూసితోపాటు బీసీ హక్కుల సాధన సమితి కూడా అండగా ఉంటుందని ఆయన ప్రకటించారు. సమ్మెలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ఏఐటియుసి ప్రాంతీయ సహాయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్కొమ్రాజు వెంకట్, వల్లం కొండ హరిబాబు పరికె భరత్, హెచ్పిసిఎల్ అధ్యక్షుడు ఎండి బాబా కార్యదర్శి నాగరాజు రాచకొండ సాయి వెంకట్ నారాయణ రాములు ఉపేంద్ర ఉన్నారు

## దశదినకర్మ కు అర్ధక సహాయం అందజేసిన తాజా మాజీ సర్పంచ్ మంచు కట్ల శ్రీనివాస్



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జనవరి 09 :** మెదక్ జిల్లా చేగుంట. పట్టణ నికి చెందిన ఉప్పరి రామచంద్ర మరణించిన విషయం తెలుసుకొని చేగుంట తాజా, మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు, వారికి అండగా ఉంటూనంటూ తన వంతుగారామచంద్రం దశదినకర్మ కోసం 50 కేజీల బియ్యం,ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచి కట్ల శ్రీనివాస్, సోమ వెంకటేష్, మాజీ వార్డ్ మెంబెర్ రాజేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## కార్యకర్త కుటుంబానికి చేయూత కాంగ్రెస్ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జనవరి 9 :**మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని బి.కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త పాలేటి మహిపాల్ తల్లి పాలేటి లక్ష్మి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట కాంగ్రెస్ యూవ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ చేయూతనందించారు. ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం, సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్ గౌడ్, తోయేటి కృష్ణ, గ్రామ అధ్యక్షుడు బేగరి రమేష్, బేగరి నర్సిములు, బేగరి ప్రశాంత్, పాలేటి శ్రీనివాస్, పాలేటి రాము, పాలేటి మత్తడి, సిమన్ రవి, పాలేటి ప్రశాంత్, గడ్డం బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జీ టీ యు క్యాలెండర్ ని ఆవిష్కరించిన చేగుంట మండల విద్యాధికారి నీరజ



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జనవరి 09 :**మెదక్ జిల్లా చేగుంట మండల వనరుల కేంద్రం లో ఎస్ జి టీ యు క్యాలెండర్ ను ఆవిష్కరించిన మండల విద్యాధికారి నీరజ, ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు జింక అశోక్,జిల్లా కోశాధికారి శ్రీనివాస్,మండల బాధ్యులు రాజశేఖర్, నరేష్, రాజశేఖర్, రంజిత్, రామచంద్రం, రాఘవేంద్ర ప్రసాద్, నాగరాజు , కిషన్, రమేష్ , వసంత, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం,ప్రమాదాలను నివారిద్దాం:సత్తుపల్లి ఎం వి ఐ శ్రీనివాసరావు




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 09 :** అమ్మ జన్మనిస్తే... హెల్మెట్ పునర్జన్మ నిస్తుంది కనుక ద్విచక్ర వాహనదారులంతా హెల్మెట్ ధరించాలని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు అన్నారు. జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీ య రోడ్డు భద్రత మాసోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భం పరిష్కరించుకుని స్థానిక ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ.మద్యం సేవించి వాహనం నడపవద్దని, పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించవద్దని సూచించారు.ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సిగ్నల్ లైట్లు ,హెల్మెట్, సీట్ బెల్ట్ గురించి వివరించారు. అతివేగం అనర్థానికి దారితీస్తుంది అన్నారు. రహదారి భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని ఉన్నారు.

18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే తగిన లైసెన్స్ పొంది వాహనము నడపాల్సి ఉంటుందన్నారు.ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని సూచించారు .ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ , ఆటో డ్రైవర్లు, ఆ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# టి.టి.యు క్యాలెండరు ఆవిష్కరణ



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేది ,09 ,జనవరి :**తెలంగాణ టీచర్స్ యూనియన్ (టి.టి.యు) రాజన్న సిరిసిల్ల జిల్లా క్యాలెండరును జిల్లా విద్యాధికారి బి. జగన్మోహన్ రెడ్డి టి.టి.యు నాయకులతో కలిసి గురువారం గీతానగర్ ఉన్నత పాఠశాలలో రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి గారు మాట్లాడుతూ విద్యా ప్రమాణలను పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మరియు రాబోయే పదవ తరగతి ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్టం లోనే మొదటి స్థానంలో నిలిపెందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.పదవ తరగతి విద్యార్థులకు సాయంకాలం స్టడీ అవర్ ఉన్నందున అల్పాహారం అందించెందుకు కృషి చేయాలనీ జిల్లా విద్యాధికారిని టి.టి.యు నాయకులు కోరారు.ఈ కార్యక్రమం లో సిరిసిల్ల, తంగళ్లపల్లి, ముస్తాబాద్, గంబీరావుపేట, ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారులు దూస రఘుపతి, భూక్యా రాజు, రాజిరెడ్డి, గంగారాం, కృష్ణహరి,టి.టి.యు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండికొప్పుల రవి, తడుకల సురేష్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు స్వర్గం రాధకృష్ణ, రాష్ట ఉపాధ్యక్షుడు రెడ్డిమల్ల మాణిక్యం,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు యాద రవి, దూస మధు, జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ రవి, మడికంటి మల్లేశం, గంగారపు చిరంజీవి, వంగాల తిరుపతి రెడ్డి, మహిళ ఉపాధ్యక్షురాలు కె.పావని,జిల్లా కార్యదర్శులు బూర సుమన్, కొండికొప్పుల మం జుల, బి. స్వాతి,అలిశెట్టి శ్రీకాంత్,రాజలింగం, రామ్ బాబు, అనిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి లో 114 మంది బైండోవర్ : సత్తుపల్లి ఇన్స్పెక్టర్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ఖమ్మం సంక్రాంతి పండుగ రానున్న నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా కఠిన చర్యలు చేపట్టామని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ కిరణ్ అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కోడిపందేలను నియంత్రించేందుకు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పేకాటరాయుళ్ళు, కోడిపందెం కేసుల్లో ఉన్న పాత నిందితులను, కోడి కత్తులను తయారు చేసే, కోడి కత్తులు కట్టేవారిని మొత్తం 114 మందిని మెజిసేట్ ఎదుట హాజరపరిచి బైండోవర్ చేసినట్లు సత్తుపల్లి పట్టణం సీఐ కిరణ్ తెలిపారు. బుధవారం 54 మందిని గురువారం 63 మందిని సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సంక్రాంతి పండుగను ఉద్దేశించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడిపందేల నిర్వహించకుండా మండల, గ్రామస్థాయిలో నిఘా ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందేలు, జూదం నిర్వహణకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చెస్తామని హెచ్చరించారు.

# మెగా యువజన రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేద్దాం



**మన ప్రజాప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 9 :**ఇనుప కండరాలు, ఉక్కు నరాలు గల వివేకానందుని భావజాలాన్ని సంకల్పంగా గల యువకులంతా జనవరి 12 న స్వామి వివేకానందుని163వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించనున్న రక్తదాన శిబిరాన్నివిజయవంతం చేద్దాం. ఎందరికో ప్రాణదాతగా నిలుద్దాం.వివేకుడి ఆశయ సాధనలో భాగమవుదాం. వేదిక: పల్లవి మోడల్ స్కూల్, పాత భరత్ గ్యాస్ గోదాం పక్కన కరస్గుత్తి రోడ్, నారాయణఖేడ్లిజనవరి 12, ఉదయం 11గంటలకు డి ఓంప్రకాష్ ప్రముఖ సామాజిక సేవకర్త తెలంగాణా రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత

## పోలీసు సేవల ఫీడ్బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**పోలీస్ కమిషనర్ కార్యాల యం ఖమ్మంక్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ పోలీసుల పనితీరు, పోలీసులపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకు నేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పోలీసు శాఖ రూపొందించిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్లి పోస్టర్లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. డీజీపీ కార్యాలయం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీ లతో గురువారం జరిగిన సమావేశంలో డీజీపీ డాక్టర్ జితేందర్ క్యూ ఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను లాంఛనంగా ప్రారంభించారు. బాధితులు సమస్యలు విన్న వించేందుకు పోలీస్స్టేషన్లకు వెళ్లిన అనంతరం పోలీసు సిబ్బంది వ్యవహరించిన తీరు, ఫిర్యాదులు మొదలు పాస్పోర్ట్ వేరిఫికేషన్, ఈ - చలాన్, ఎఫ్ ఐ ఆర్, ఇతర సేవల గురించి పోలీస్ సిబ్బందిపై ప్రజలకు ఉన్న అభిప్రాయాలను సేకరించేందుకు క్యూఆర్కోడ్ అందుబాటులో తీసుకొని రావడం జరిగిందని, ఈ పోస్టర్లు పోలీస్ కమిషనర్ కార్యాలయంతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్, ఏసీపీ కార్యాలయల్లో స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులో వుండే క్యూ ఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ప్రజలు సద్వినియోగం చేసుకోని సలహాలు , సూచనలు ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా%ఒ%ఆర్డర్ ప్రసాద్ రావు, ట్రైనీ ఐపిఎస్ అధికారి రుత్వక్ సాయి పాల్గొన్నారు.

## బాలుడి వైద్యానికి జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం

## పదో తరగతి వరకు మెరుగైన విద్యను అందిస్తామని భరోసా

### కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల, తేది 09, జనవరి :**బాలుడి వైద్యానికి జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా కు చెందిన రమావత్ చందు కొడుకు రమావత్ రోహిత్ ఇల్లంతకుంట మండలం గాలిపెల్లిలోని బీసీ సంక్షేమ హాస్టల్లో చదువుతున్నాడు. ఇటీవల పాముకాటు తో గాయపడి దవాఖానా లో చికిత్స పొందాడు. వైద్య ఖర్చులకు సంబంధించి రూ. 1 లక్ష 50 వేల రూపాయల చెక్కును రమావత్ చందు భార్య రజిత కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం అందజేశారు. అలాగే విద్యార్థికి పదో తర గతి దాకా మెరుగైన విద్యను అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు

# కోట్లు దోచుకున్న వైసిపి నాయకులు



**మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి మండలం** :జగనన్న హౌసింగ్ లేఔట్ పై విచారణ సదస్సు నిర్వహించిన ఎమ్మెల్యే బొజ్జలవైసీపీ మాజీ ఎమ్మెల్యే చేసిన అవినీతిని ప్రజలు ముందుంచిన ఎమ్మెల్యే బొజ్జలపట్టాలు ఇచ్చినట్టు చూపించి కబ్జా చేసిన ప్లాట్ల వివరాలను నివేదిక రూపంలో అందించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే 250 పెట్టి భూ సేకరణ చేయగా అందులో 100 కోట్లు మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తీసుకోవడం గమనార్హం మరియు రోడ్డు ఫార్మేషన్కు 2 కోట్లు ,
ఎలక్ట్రిసిటీ కోసం ఐదు కోట్లు దోచుకున్న వైసిపి నాయకులు కొందరు మహిళలు వచ్చి మాకు పట్టా ఇచ్చారు గాని ఫ్లాట్ చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ లేఔట్ పై ఎంక్వయిరీ జరిపించి పూర్తిస్థాయి నివేదిక అందించాలని అధికారులు ఆదేశించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు హౌసింగ్ డిపార్ట్మెంట్ లబ్ధిదారులు ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా టోకెన్లు జారీ చేసే కేంద్రాలను పరిశీలించిన పలువురు మంత్రులు



**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :**తిరుపతి తొక్కిసలాట ఘటన జరిగిన బైరాగి పట్టెడ లోని ఎంజీఎం ఉన్నత పాఠశాల వైకుంఠ ఏకాదశి టోకెన్లు జారీ కేంద్రానికి పక్కన ఉన్న మునిసిపల్ పార్క్, సదరు స్కూల్ నకు చేరుకున్న గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు. ప్రమాద ఘటనపై పరిశీలిస్తూ అధికారులతో పలు వివరాలు తెలుసుకుంటున్న ముఖ్యమంత్రి. క్యూ లైన్లు, ఏర్పాట్లను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రిమంత్రుల బృందం రెవెన్యూ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, హోం మినిస్టర్ అనిత, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, జల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు, టిటిడి ఈవో శ్యామలరావు, డీఐజీ షిమోషి బాజ్పాయ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ జేఈఓ గౌతమి, పలువురు ఎమ్మెల్యేలు తదితర ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# జ్యోతి నగర్ వాసులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బొజ్జల



**మనప్రజాప్రతినిధి//రేణిగుంట మండలం :**ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నేడు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో జ్యోతి నగర్ వాసుల రోడ్డు కష్టం నేటితో సమాప్తం జ్యోతి నగర్ లోని ఎన్నో ఏళ్ళుగా రోడ్డుకి అడ్డంగా ప్రజలకు కష్టాలు తెచ్చిన ఎలక్ట్రికల్ పోల్ నేటితో కథ సుఖాంతం అయింది.. రహదారికి అడ్డంగా... ప్రజలకు ఇబ్బందికరంగా.... అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి. ఎంతోమంది అధికారులు నాయకులకు, జ్యోతి నగర్ వాసులు ఎలక్ట్రికల్ పోల్ కష్టాలను వివరించిన ఫలితం శూన్యం రోడ్డుకు అడ్డంగా ఉన్నంతటి ఎలక్ట్రికల్ పోల్ తొలగించి, నూతన ఎలక్ట్రికల్ పోల్ నిర్మించిన ఒదుకు ఎన్నికల నాడు బొజ్జల సుధీర్ రెడ్డి ఇచ్చిన హామీ....
నెరవేర్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ.... ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జ్యోతి నగర్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్య్ర కమంలో ఏఈ పుణ్యకోటి, తెదేపా నాయకులు రేణిగుంట పట్టణ అధ్యక్షులు మహబూబ్ బాషా, మేరీ,బాబు, కన్నా రెడ్డి, దినేష్, చైతన్య, కొరియర్ రవి,తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# 108 వాహనం ఇచ్చారు సరే నీడ ఏది? మల్లూరు చంద్రశేఖర్(సీపీఎం నేత) అనేక పోరాటాలతో వచ్చింది!




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 09 :**సత్తుపల్లి, జనవరి 08, మన ప్రజాప్రతినిధి న్యూస్:- పలుమార్లు సీపీఎం, సీఐటీయూ ల ఆధ్వర్యంలో ఆందోళనలు,విజ్ఞాపనలు చేసిన ఫలితంగానే ఖమ్మం జిల్లా వేంసూరు మండల ప్రజల సౌకర్యార్థం 108 అంబులెన్స్ ను ప్రభుత్వం వారు మంజూరు చేశారని సీపీఎం మండల నేత మల్లూరు చంద్రశేఖర్
ఓ ప్రకటనలో బుదవారం మీడియాతో అన్నారు. అట్టి వాహనాన్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట అలాంటి రక్షణ,నీడ లేకుండా వుంచడం సరికాదని వెంటనే ప్రభుత్వం నిధులు మంజూరు చేసి షెడ్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చొరవ చూపాలని కోరారు.

# పండుగకిఊరేళ్తున్నారా తగినజాగ్రత్తచర్యలుతీసుకోవాలిజి

**సోషల్ మీడియాలో మీ ట్రావెల్స్ ప్లాన్స్, అప్డేట్స్ పెట్టకండి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేది ,9 ,జనవరి :**సంక్రాతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ, అపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్., గారు ఓ ప్రకటనలో తెలిపారు.సంక్రాంతి పండుగ సందర్భంగా చోరీల నియంత్రణకు గ్రామాల్లో,పట్టణాల్లో ముమ్మర పెట్రోలింగ్ చేయడం జరుగుతుందని,దీనికి అనుగుణంగా జిల్లా ప్రజలు సైతంపోలీస్ వారి సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు.ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలి సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్‌స్టేషన్ లో లేదా మీ గ్రామ పోలీస్ అధికారికిసమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాంమీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయిఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టిన వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని ఎస్పీ గారు తెలిపారు..

# మృతుల కుటుంబాలకు నష్టపరిహారం రూ.25 లక్షలు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం



**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :**సంఘటన పై పూర్తి విచారణ తర్వాత కఠిన చర్యలు తీసుకుంటాం: మంత్రుల బృందం.తిరుపతి, జనవరి 09: వైకుంఠ ఏకాదశి దర్శనం టోకన్ ఇచ్చు కేంద్రం వద్ద బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన మృతుల కుటుంబాలను పరామర్శించడానికి వారికి భరోసా కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రుల బృందం రావడం జరిగిందని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర మంత్రులు ప్రకటించారు.గురువారం ఉదయం రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్,చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని,జాయింట్ కలెక్టర్ తో కలసి రుయా ఆసుపత్రి మార్చురి నందు ఉన్న మృతదేహాలను పరిశీలించి వారి కుటుంబసభ్యులను ఓదార్చివివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియా తో మంత్రులు మాట్లాడుతూ, వైకుంఠ ఏకాదశి దర్శనం టోకన్ ఇచ్చు ప్రదేశం వద్ద తొక్కిసలాటలో మృతిచెందిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాలుగాఆదుకుంటుందన్నారు. వైకుంఠ ఏకాదశి దర్శనం టికెట్లు పొందే ప్రతి చోట సి సి కెమెరా లు ఉన్నాయని వాటిని పరిశీలించిఈ సంఘటనపై పూర్తి విచారణ చేసిన తర్వాత సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మృతిచెందిన వారి కుటుంబానికి రూ.25 లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు.తిరుపతి లో జరిగిన సంఘటన తెలిసిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులను తిరుపతి కి పంపడం జరిగిందని తెలిపారు.ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని, ఇకపై ఇలాంటి సంఘటన జరగకుండా తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, మృతులు తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన వారని, వారి మృతదేహాలను ప్రత్యేక వాహనం ద్వారా ఒక అధికారిని పంపించి వారి స్వగ్రామాలకు చేర్చడం జరుగుతుందన్నారు.

# మహిళాల హక్కులపై అవగాహన సదస్సు

**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట :** ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ సిద్దిపేటలో ఎన్ ఎస్ ఎస్ మరియు సిద్దిపేట షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు మహిళా పరిరక్షణ చట్టాలపైన మరియు మహిళాల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిద్దిపేట వన్ టౌన్ సీ ఐ వాసుదేవరావు మాట్లాడుతూ మహిళల పరిరక్షణ కోసం ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకువచ్చిందన్నారు. మహిళలను పురుషులతో సమానంగా చూడాలని తెలిపారు. మహిళలు మరియు విద్యార్థినిలు సోషల్ వెబ్సైట్లో వచ్చే లింకుల ద్వారా ఫోటోలను మార్పింగ్ చేసి మహిళలను వేధిస్తున్నారని మొబైల్ ఫోన్ లను చాలా జాగ్రత్తగా ఉపయోగించాలని సూచించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు టీనేజ్ లో ఉంటారని ఈ సమయం లో విద్యార్థులు చెడు అలవాట్లకు ప్రభావితమయే అవకాశం ఉందని, ఎలాంటి ఆకర్షణలకు లోను కావద్దని అలాగే ఎప్పుడు 16 సంవత్సరాలు కష్టపడితే 60 సంవత్సరాలు జీవితం సాఫీగా ఉంటుందని తెలిపారు . తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో కళాశాలకు పంపిస్తానని వారి ఆశయాలకి అనుగుణంగా లక్ష్యాలను పెట్టుకుని బాగా చదవాలని చెడు అలవాట్లకు లోనుకావద్దని తెలిపారు .అనంతరం కళాశాల ప్రిన్సిపల్ శ్రీ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎవరిని పూర్తిగా నమ్మి మోసపోవద్దని చెప్పారు. ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని ఎలాంటి ఇబ్బందులు వచ్చినా షీ టీం కి చెప్పవచ్చని అలాగే ఎలాంటి ఒత్తిడిలకు గురికావద్దని తెలిపారు. సమా జంలో మహిళల పట్ల గౌరవంగా ఉండాలని మహిళాలను వేధిం చడం కానీ బెదిరించడం కానీ చేయవద్దని బాలురకు సూచి ంచారు . వేధింపులకు సంబంధించి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులుగా గుర్తించ బడతారని తెలిపారు..అనంతరం సిద్దిపేట ఏ ఎస్ ఐ కిషన్ పవార్ మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే విద్యా ర్థిని, విద్యార్థులను ఎప్పటికప్పుడు షీ టీం బృందం పరిశీలి స్తుందని , విద్యార్థినిలపట్ల ఎవరు అసభ్యకరంగా ప్రవర్తించినా వారిపైన కేసులను పెట్టడం జరుగుతుందని, సమాజంలో మహిళల పట్ల గౌరవంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దరిపల్లినగేష్ , షీ టీం సిబ్బంది మమత, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, స్టూడెంట్ కౌన్సిలర్ సిహెచ్ కనక చంద్రం కళాశాల అధ్యాపకులు దేవయ్య, సత్యనారాయణ, ప్రసాద్, నంట శ్రీనివాసరెడ్డి , సుధాకర్ రెడ్డి, గంగాధర్ , విజయ భాస్కర్, రాజ్యలక్ష్మి, శహన కౌసర్, రాజా శేఖర్, వెంకట రమణ , కొమురయ్య , నవనీత, బేతి శ్రీనివాస్, చక్రవర్తి, ఫాతిమా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భాను ట్రేడర్స్ హార్డ్వేర్ షాపుని ప్రారంభించిన తోటకూర వజ్రేష్ యాదవ్

## మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కల్లెపల్లి సదానంద్ గారి కుమారుడు అంబేద్కర్ నగర్ మిలీనియం స్కూల్ పక్కన ఏర్పాటు చేసిన భాను ట్రెడర్స్ హార్డ్వేర్ షాప్ ను ముఖ్య అతిధులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ,విచ్చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్,జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కార్పొరేటర్ కుత్తాడి సాయి, కాంగ్రెస్ నాయకులు కె.రాజు యాదవ్, బాచుపల్లి రమేష్ చారి, అర్కల అనిల్ ముదిరాజ్, దయాకర్ చారి, గద్వాల శంకర్, వెంకటేష్ గౌడ్, తదితరులుపాల్గొన్నారు





## భూనిర్వాసితులకు అండగా కాంగ్రెస్ పార్టీ



**మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి :**సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన దాదాపు 150 మంది రైతులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. గత ప్రభుత్వంలో భూములు కోల్పోయిన రైతులు, భూ నిర్వాసితుల సమస్యల పరిష్కరించకుండా వారి త్యాగాలను గుర్తించకుండా, ప్రభుత్వానికి వినిపిస్తే, వారిని అరెస్టు చేసి జైల్లో పెట్టారని గుర్తు చేశారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో పట్టాలు పొందిన రైతులు ఆనందం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ఇరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగారావు , శ్రీనివాస్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంచాల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతల నరేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లికార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజా చిరంజీవి, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,దుద్దెడ, అంకిరెడ్డిపల్లి గ్రామాలకు సంబంధించిన రైతులు, తదితరులు పాల్గొన్నారు

## రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన జడ్జి






**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ (దుద్దెడ) గురుకుల పాఠశాలలో గురువారం జరిగిన సంఘటనపై జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ జడ్జీ స్వాతి రెడ్డి శుక్రవారం సందర్శించారు. ప్రార్థన సమయంలో ఆలస్యంగా వచ్చిన కారణంగా విద్యార్థులను చితకబాదిన ఫిజికల్ డైరెక్టర్ వాసు ఘటన పై విద్యార్థుల పట్ల పీడీ వ్యవహరించిన తీరును స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వడానికి ముందుకు రావడంలేదని, తమను చితక బాదిన ఫిజికల్ డైరెక్టర్ వాసును తక్షణమే బదిలీ చేయాలని కోరారని, పాఠశాల ఆవరణలో డ్రైనేజ్ , మరుగుదొడ్ల అపరిశుభ్రంగా ఉన్నాయని వాటి బాగుకోసం విద్యార్థుల సమస్యలు పీడీ ఘటన పై పూర్తి స్థాయి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని తెలిపారు.

## 10 న ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ఆశాల ధర్నాలు: చలమాల విఠల్ రావు(సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు)



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 09** :సత్తుపల్లి,,జనవరి 08,మన ప్రజాప్రతినిధి న్యూస్:– ఆశా వర్కర్స్ కు పిక్సిడ్ వేతనం నెలకు 18 వేలు చొప్పున ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 10 న ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ఆశాలు ధర్నాలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు బుదవారం ఖమ్మంజిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో జరిగిన ఆశా వర్కర్స్ సమా వేశంలో పాల్గొని పిలుపునిచ్చారు .ఫిబ్ర వరిలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో చర్చించాలని కోరుతూ విజ్ఞాపనపత్రాలు ఇవ్వాలన్నారు.వెట్టి చాకిరీతో మగ్గుతున్న ఆశాలు సమస్యలు పరిష్కారం చేయకుంటే దీక్షలు కూడా చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో:– సీఐటీయూ అనుబంధ శ్రామిక మహిళా కన్వీనర్ పిన్నింటి రమ్య,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,జిల్లా కమిటి సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు,సువర్ణ,ఉదయ శ్రీ,శారద లతో పాటు 70 మంది ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు రవాణా చేసే వారిపై పి.డి యాక్టు నమోదు చేయాలి:ఐద్వా!



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 09 :**సత్తుపల్లి,జనవరి 08,మన ప్రజాప్రతినిధి న్యూస్:– దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను,హత్యలను అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఐద్వా(అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం) ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణ అధ్యక్ష కార్యద´ర్శులు పాకలపాటి.ఝాన్సీ,చెరుకు రత్నకుమారి లు బుదవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో చావా కవిత అధ్యక్షతన జరిగిన పట్టణ మహిళా సంఘం కమిటి సమావేశంలో అన్నారు.యువత మత్తు పానీయాలకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకొంటూ హత్యలు,హత్యాచారలకు పాల్పడుతూ జీవితాలు బుగ్గి పాలు చేసుకుం టున్నారాన్నారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలు రవాణా చేసే వారిపై అమ్మే వారిపై పి.డి.యాక్ట్ నమోదు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో:– ప్రభావతి,పుష్పవల్లి,హుస్సేన్ భీ,సుబ్బలక్ష్మి,రావుల రజిని, లు పాల్గొన్నారు.

## సిరిసినగండ్ల పై అంకిరెడ్డిపల్లి జట్టు విజయం

**మన ప్రజాప్రతినిధి కొండపాక మండల్ :**దుద్దెడ గ్రామంలో డిపిఎల్ డీ 10 నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి రౌండ్ లో లీగ్ మ్యాచ్ లో గురువారం సిరిసినగండ్ల క్రికెట్ జట్టు పై 14 పరుగుల తేడాతో విజయం సాధిం చింది. మొదటగా సిరిసినగండ్ల జట్టుపై బ్యాటింగ్ నిర్వహించిన అంకిరెడ్డిపల్లి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 77 పరుగులు చేయగా , తర్వాత బ్యాటింగ్ చేసిన సిరిసినగండ్ల జట్టు 77 పరుగుల చేదనలో 6 వికెట్ల నష్టానికి 64 పరుగుల చేసి ఓటమి పాలయ్యారు ఈ మ్యాచ్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కలకుంట్ల రమేష్ మాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డును సిరిసినగండ్ల మాజీ సర్పంచ్ గూడెపు లక్ష్మారెడ్డి అందజేశారు.ఆర్గనైజర్ లు అంజి శ్రీకాంత్ రమేష్ లు పాల్గోన్నారు...

## చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యం వల్లే తొక్కిసలాటలో ఆరుగురు మృతి : మాజీ మంత్రి అంబటి




**అమరావతి :** చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యం వల్లే తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఘోర ప్రమాదం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఘటనలో ఆరుగురు చనిపోవడం బాధాకరమని అన్నారు.తక్షణమే విచారణ జరిపి బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా వారిపై చర్యలు తీసుకుంటేనే మరణించిన వారి ఆత్మలు శాంతిస్తాయని పేర్కొన్నారు. తిరుమల కొండపై వివాదాలు సృష్టించి, రాజకీయంగా వైసీపీని అణచివేసేందుకు టీటీడీ చైర్మన్ ఈవో , జేఈవో ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వీరికి భక్తులకు సేవ చేయాలనే దృక్పథం లేదని విమర్శించారు.వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై కిందిస్థాయి సిబ్బంది సూచనలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. అధికారుల తప్పిదం, మానవ లోపంతోనే తొక్కిసలాట జరిగిందని ఆరోపించారు. చైర్మన్ బీఆర్ నాయుడికి దేవుడి మీద భక్తి లేదని, వైసీపీ మీద పూర్తిగా విషం చిమ్మటమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.కొండ మీద రాజకీయాలు చేసి జగన్‌ను అడ్డుకునే ప్రయత్నాలే చేశారని ఆరోపించారు. కొండ మీద పాపాలు, ద్వేషాలు కొనసాగితే ఇలాంటి ప్రమాదాలే జరుగుతాయని అన్నారు. ఎస్పీ సుబ్బారాయుడు తెలుగుదేశం పార్టీ సేవలో ఉన్నారని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని కాపాడే యోధుడిగా చెప్పుకుంటున్న పవన్ కల్యాణ్ ఈ ఘటనపై ఏం సమాధానం చెప్తారని అన్నారు.

## రాజేంద్రనగర్‌లో కూలిన సెంట్రింగ్ స్లాబ్.. 8 మంది కార్మికులకు తీవ్ర గాయాలు..!



**హైదరాబాద్ :** రాజేంద్రనగర్ పరిధిలోని బండ్లగూడ జాగీర్‌లో గురువారం మధ్యాహ్నం ఘోరం జరిగింది. నిర్మాణంలో ఉన్న ఓ భవనం వద్ద సెంట్రింగ్ స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. స్లాబ్ కింద ఉన్న 8 మంది కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి.ఈ ప్రమాద ఘటనతో స్థానికులు, ఇతర కార్మికులు అప్రమత్తమయ్యారు. సెంట్రింగ్ కింద ఉన్న కార్మికులను బయటకు లాగారు. గాయపడ్డ కార్మికులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ లోపు పోలీసులు డీఆర్ఎఫ్ బృందాలతో ఘటనాస్థలానికి చేరుకున్నారు. కుప్పకూలిన సెంట్రింగ్‌ను డీఆర్ఎఫ్ బృందాలు పక్కకు తొలగించాయి. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ అధికారులు కూడా ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఈ భవనాన్ని నిర్మిస్తున్న బిల్డర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

## అలా అయితే.. 'ఇండియా' కూటమి పొత్తును ముగించండి: ఒమర్ అబ్దుల్లా




**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల వరకే అయితే 'ఇండియా' కూటమి పొత్తును ముగించాలని సూచించారు. ఆ కూటమికి నాయకత్వం, ఎజెండా వంటివి ఏమీ లేకపోవడాన్ని ఆయన విమర్శించారు. 'ఇండియా' కూటమిలో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడంపై గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఒమర్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. 'దీని గురించి నేను ఏమీ చెప్పలేను. ఎందుకంటే ఢిల్లీ ఎన్నికలతో మాకు సంబంధం లేదు. ఆప్, కాంగ్రెస్, క్షేత్రస్థాయిలో ఉన్న ఇతర పార్టీలు బీజేపీని ఎలా ఎదుర్కోవాలో నిర్ణయించుకోవాలి' అని అన్నారు.కాగా, తనకు తెలిసినంత వరకు 'ఇండియా' బ్లాక్‌కు ఎలాంటి కాలపరిమితి లేదని ఒమర్ అబ్దుల్లా తెలిపారు. అయితే దురదృష్టవశాత్తు కూటమి సమావేశాన్ని నిర్వహించడం లేదని చెప్పారు. దీంతో కూటమి నాయకత్వం, ఎజెండా, ఉనికి గురించి తనకు స్పష్టత లేదని అన్నారు. 'అది (ఇండియా బ్లాక్) కేవలం పార్లమెంట్ ఎన్నికల కోసమే అయితే వారు కూటమిని ముగించాలి' అని సూచించారు.

## నెల రోజుల పాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధం : రాచకొండ సీపీ



**హైదరాబాద్ :** రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో మందు బాబులపై పోలీసులు ఆంక్షలు విధించారు. నెల రోజుల పాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధం విధిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు ప్రకటించారు. ఈ నిషేధం జనవరి 11 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు అమల్లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఆంక్షలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారితో మహిళలు, మరి ముఖ్యంగా పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సీపీ సుధీర్ బాబు తెలిపారు. మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తూ, వారిని మందుబాబులు మానసికంగా వేధిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయన్నారు. మందుబాబుల చేష్టల వల్ల వాహనదారులు కూడా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసిందన్నారు. కొంతమంది వ్యక్తులు బహిరంగ ప్రదేశాల్లోనే మద్యం సేవించి, సైకోల్లా ప్రవర్తిస్తూ మహిళలు, పిల్లల్లో భయాందోళన కలిగిస్తున్నారని సీపీ పేర్కొన్నారు. ఈ క్రమంలో మహిళలు, పిల్లలకు భద్రత కల్పించాలనే ఉద్దేశంతోనే నెల రోజుల పాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధం విధిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు.

## ఈ నెలలోనే ఉమ్మడి పౌర స్మృతి అమలు చేస్తాం : ఉత్తరాఖండ్ సీఎం




**బరేలీ:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈ నెల నుంచే ఉమ్మడి పౌర స్మృతి అమలు కానున్నది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ థామి తెలిపారు. యూపీలోని బరేలీలో జరినగి ఓ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. 29వ ఉత్తరయాని మేళాను సీఎం థామి ప్రారంభించారు.2024, ఫిబ్రవరి ఏడవ తేదీన ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉమ్మడి పౌర స్మృతి బిల్లును పాస్ చేసింది. ఆ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం వెంటనే దక్కింది. ఆ తర్వాత మార్చి 12, 2024లో నోటిఫికేషన్ జారీ చేశారు.

ఉమ్మడి పౌర స్మృతి 2024 చట్టాన్ని రూపొందించారు. జనవరి 2025 నుంచి ఆ చట్టాన్ని పూర్తిగా అమలు చేయనున్నట్లు చెప్పారు. యూసీసీ అమలు కోసం ప్రత్యేక పోర్టల్, మొబైల్ యాప్ డెవలప్ చేశారు. మహిళలు, పిల్లల సాధికారతే లక్ష్యంగా యూసీసీ అమలు ఉంటుందని సీఎం థామి గతంలో తెలిపారు.

# చలికి పెరుగు సరిగా తోడుకోవట్లేదా.. ఈ సింపుల్ టిప్స్‌తో సమస్యకు చెక్..!

**హైదరాబాద్ :** భోజనంలో ఎన్ని రకాల వెరైటీలు ఉన్నాసరే చివరలో కొద్దిగా పెరుగుతో తింటేనే సంతృప్తి కలుగుతుంది. అందుకే చాలామంది తాము తినే భోజనంలో కచ్చితంగా పెరుగు ఉండేలా చూసుకుంటారు. అయితే చలికాలం వచ్చిందంటే పెరుగు తోడుకోవడం సమస్యగా మారుతుంది. పెరుగు సరిగా గడ్డకట్టకుండా పాలుపాలుగానే ఉండిపోతుంది. తక్కువ ఉష్ణోగ్రతలే ఇందుకు కారణం. అయితే కొన్ని సింపుల్ టిప్స్ పాటిస్తే ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు. ఆ టిప్స్?ఏమిటో ఇప్పుడు చూద్దాం..సాధారణంగా పెరుగు తోడుకోవాలంటే గది ఉష్ణోగ్రత 37 నుంచి 45 డిగ్రీల మధ్య ఉండాలి. కానీ చలికాలంలో ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలు ఉండవు. అందుకే ఆ వెచ్చదనాన్ని కలిగించడానికి మనమే బయటి నుంచి ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. అందుకోసం పెరుగు తోడుపెట్టిన తర్వాత ఆ పాత్రని ఒక దళసరి వస్త్రంతో చుట్టాలి. ఆపై గాలి లోపలికి చొరబడకుండా పాత్ర మీద మూత పెట్టాలి. పాత్రను చలిగాలి తగిలేచోట పెట్టకుండా కాస్త వెచ్చగా ఉండే ప్రదేశంలో పెట్టాలి.



అప్పుడే పెరుగు గట్టిగా తోడుకునే అవకాశం ఉంటుంది.ఇంట్లో ఓవెన్ ఉన్నవారు ఆ ఓవెన్‌ను ఒక రెండు నిమిషాలపాటు 180 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద వేడిచేసి ఆఫ్ చేయండి. ఇప్పుడు అందులో పెరుగు తోడేసిన పాత్రను 6 నుంచి 7 గంటలు లేదా రాత్రంతా ఉంచండి. ఉదయం లేచేసరికి గడ్డ పెరుగు రెడీగా ఉంటుంది. పైగా రుచికరంగా కూడా తయారవుతుంది.బియ్యం డబ్బా కూడా పెరుగు గట్టిగా తోడుకోవడానికి తోడ్పడుతుంది. పెరుగు తోడేసిన పాత్రను బియ్యం డబ్బాలో పెడితే ఆ వెచ్చదనానికి పెరుగు గట్టిగా తోడుకుంటుంది. పెరుగు తోడుపెట్టిన పాత్రను థర్మాకోల్‌తో చేసిన పెట్టెలో పెట్టినా వెచ్చగా ఉంటుంది. కాబట్టి పెరుగు గట్టిగా తోడుకుంటుంది. పెరుగు నాణ్యతపెరుగు గట్టిగా, చిక్కగా, కమ్మగా ఉండాలంటే మనం తోడుకు ఉపయోగించే పెరుగు కూడా నాణ్యమైనదై ఉండాలట. పెరుగు తోడుపెట్టడానికి ఉపయోగించే పాలు కూడా నాణ్యమైనవే అయి ఉండాలి. పాలతో నీటి శాతం ఎక్కువగా ఉండి పలుచగా ఉంటే ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అది గట్టిగా తోడుకోదు. కాబట్టి పాలు చిక్కగా ఉండేలా చూసుకోవాలి. పాలల్లో తోడు కోసం పెరుగు వేసేముందు అవి గోరువెచ్చగా ఉన్నాయో.. లేదో చెక్ చేసుకోవాలి. మరీ వేడిగా ఉన్న పాలల్లో తోడు వేస్తే అది అంత చిక్కగా, కమ్మగా ఉండకపోవచ్చు. పైగా పెరుగు కాస్త జిగురుగా, నీళ్లలా కూడా అనిపించే అవకాశం ఉంది.

# బీఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన దాట్ల ఫౌండేషన్

**హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, తెలంగాణ సర్కార్ అనుసంధానంతో.. డాక్టర్ విజయ్‌కుమార్ దాట్ల ఫౌండేషన్, బయోలాజికల్ ఈ లిమిటెడ్ సంస్థ కలిసి.. నగరంలోని బొల్లారంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభించింది. నిరుద్యోగ యువతతో పాటు ఇతరుల్లో నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా స్కిల్ సెంటర్ పనిచేయనున్నది. ఈ నైపుణ్య శిక్షణా కేంద్రంలో పరిశ్రమల సంబంధిత శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తారు. సమగ్రమైన జీవనోపాధి కల్పించే రీతిలో వ్యక్తులను తీర్చిదిద్దనున్నారు.ఫార్మా, టైలరింగ్, ఫ్యాషన్ డిజైన్, బ్యూటీ అండ్ వెల్‌నెస్, డిజిటల్ కమ్యూనికేష, రిటేలింగ్ లాంటి రంగాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ శిక్షణ ఇవ్వనున్నది. స్థానిక యువత శిక్షణ కోసం తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. ప్రతి శిక్షణా కార్యక్రమం మూడు నెలల పాటు ఉంటుంది.శిక్షణ పొందిన, సర్టిఫైడ్ ఇన్‌స్ట్రక్టర్లు.. ఇక్కడ శిక్షణ ఇస్తారు. ఇక వొకేషనల్ కోర్సులకు కోసం ప్రత్యేకమైన






విద్యార్హతలు ఏమీ అవసరం లేదు. కానీ ఇండస్ట్రియల్ కోర్సుల్లో శిక్షణ పొందాంటే మాత్రం .. పది లేదా ఐటీఐ, డిప్లమా, గ్రాడ్యుయేషన్ పూర్తి అయి ఉండాలి. పిల్లలు ఉన్న తల్లులు కూడా ఇక్కడ శిక్షణ పొందేలా ఏర్పాట్లు చేశారు.నైపుణ్యాభివృద్ధి ద్వారా సమాజాభివృద్ధి సాధించాలన్న తమ అంకితభావానికి ఈ కేంద్రం ఓ గీటురాయి అవుతుందని డాక్టర్ విజయ్ కుమార్ దాట్ల ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ త్రిశన్య రాజు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా సమాజ సాధికారత సాధించడం మార్పు వైపు ప్రయాణం అవుతుందని, ఇది కేవలం మిషన్ మాత్రమే కాదు అన్నారు. నిరుద్యోగ యువతలోని సామర్థ్యాన్ని.. బీఈ సిల్క్ సెంటర్ ద్వారా ..ఓ అవకాశంగా మార్చి, సమగ్ర అభివృద్ధి దిశగా, బంగారు భవిష్యత్తును అందించేలా మార్చనున్నట్లు చెప్పారు.ఖాళీగా ఉన్న జీహెచ్ఎంసీ మోడల్ మార్కెట్ బిల్డింగ్‌ను .. బీఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌గా దాట్ల ఫౌండేషన్ మార్చింది. వీటిల్లో క్లాస్ రూమ్‌లు, క్యాంటీన్, కౌన్సిలింగ్ రూమ్, ఫార్మా ట్రెనింగ్ ల్యాబ్‌లు, 16 సీట్ల కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ సెంటర్‌లో సుమారు 180 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రతి ఏడాది దాదాపు 720 మంది వరకు ఇక్కడ శిక్షణ పొందే అవకాశం ఉన్నది.ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఈ డైరెక్టర్ ఇదిరా పీ రాజు, లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ పాల్గొన్నారు.

# ట్రెండింగులో 'లొట్ట పీసు'.. ఇంతకీ దాని అర్థం తెలుసా..!



**హైదరాబాద్ :** తాజాగా భారతీయ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈ పదాన్ని వినియోగించారు.'లొట్ట పీసు యవ్వారాలు మాకొద్దండి' ఇటువంటి మాటలు గ్రామీణ ప్రాంతాల్లో చాలా ఎక్కువగా వింటుంటాం. పనికిరాని మాటలు, పనులు, ఉపయోగం లేని యవ్వారాలను ఉద్దేశించి ఈ తరహా వ్యాఖ్యలు చాలామంది చేస్తుంటారు. తాజాగా భారతీయ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈ పదాన్ని వినియోగించారు.తనపై ఈ రేస్ కార్ వ్యవహారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసు పెట్టడాన్ని ఉద్దేశించి ఈ పదాన్ని వినియోగించారు. అదో లొట్ట పీసు కేసు అంటూ వ్యాఖ్యానించారు. దీంతో అసలు లొట్టపీసు పదానికి అర్థం ఏంటి అన్నదానిపై తెలంగాణలో చర్చ మొదలైంది. అదే సమయంలో ఇంటర్నెట్లో కూడా ఈ పదం గురించి సెర్చ్ చేసే వారి సంఖ్య పెరిగింది. అసలు లొట్ట పీసు అన్న పదాన్ని ఎందుకోసం వాడుతారు అన్నదానని చాలామంది ఇంటర్నెట్లో సెర్చ్ చేశారు. ఎక్కువమంది దీని గురించి సెర్చ్ చేస్తుండడంతో ఈ పదం ప్రస్తుతం ట్రెండింగ్లోకి వచ్చింది.లొట్ట పీసు అంటే ఏమిటి అనే అర్థాన్ని చాలామంది వెతుకుతున్నారు. లొట్ట పీసు అనేది ఒక మొక్క పేరు. ఇది కాలువలు, కుంటలు, చెరువుల్లో పెరుగుతుంది. దీని కాండం తెల్లని పూతతో లొట్ట (లోపల ఖాళీ, డొల్ల)గా ఉంటుంది. అందుకే దీనిని లొట్ట పీసు అని అంటుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ మొక్క గురించి తెలిసిన వారికి దీని గురించి శ్రద్ధగా చెప్పాల్సిన అవసరం ఉండదు. పసలేని మాటలు, వ్యవహారాల గురించి చర్చకు వచ్చినప్పుడు లొట్ట పీసు అనే సందర్భానుసారంగా పదాన్ని వాడుతుంటారు.తెలంగాణలో కూడా ఈ పదం చాలా మందికి తెలుసు. కానీ కేటీఆర్ మీడియా ముఖంగా మాట్లాడుతూ తొలిసారి ఈ పదాన్ని వినియోగించడంతో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతో మంది ప్రజలు కేటీఆర్ ఈ మాట అన్న తర్వాత ముసి ముసి నవ్వులు నవ్వుకున్నారు. భలే మాట అన్నాడంటూ ఎంతోమంది వ్యాఖ్యానించారు. అయితే దీని అర్థం తెలియని ఎంతో మంది మాత్రం ఏమిటా అంటూ ఇంటర్నెట్లో వెతకడం ప్రారంభించారు. ఇంటర్నెట్లో సెర్చ్ చేసే వారి సంఖ్య పెరగడంతో ఒక్కసారిగా ఈ పదం ట్రెండింగ్‌లోకి వచ్చింది.

# ఆ కార్చిచ్చులో అధ్యక్షుడి కుమారుడి ఇల్లూ బూడిద

**అమెరికా:**తాజాగా లాస్ ఏంజెలస్ కార్చిచ్చులో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ నివాసం సైతం కాలి బూడిదైంది.అగ్రరాజ్యం అమెరికాను భయపెట్టే నేచర్ డిజాస్టర్స్ లో తుఫాన్లు, కార్చిచ్చు ప్రధానమైనవి. దాదాపు 20 నెలల కిందట అమెరికా, కెనడాలను కార్చిచ్చు చుట్టుముట్టింది. నెలల తరబడి మంటలు అదుపులోకి రాలేదు. పెద్ద దేశాలు కావడం, జనాభా తక్కువగా ఉండడం, అటవీ విస్తీర్ణం అధికంగా ఉండడం తదితర కారణాలు దీని వెనుక ఉన్నాయి. కాగా, తాజాగా అమెరికాలోని లాస్ ఏంజెలెస్ కార్చిచ్చు బారిన పడింది.నిప్పు ముందు ఎంతటి వారైనా..అగ్గి రాజుకుంటే అంతా బుగ్గే.. దానికి ఎవరైనా ఒకటే. ఇప్పుడు లాస్ ఏంజెలెస్ లో అదే జరుగుతోంది.



చుట్టుముట్టిన కార్చిచ్చు నుంచి బయటకు రావడం ఎలాగో తెలియడం లేదు. వేలాది ఎకరాల్లోని చెట్లు, విలాసవంతమైన ఇళ్లు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. పరిస్థితి ఎంతదాకా వెళ్లిందంటే హాలీవుడ్ సినీ పరిశ్రమనూ సెగలు తాకుతున్నాయి.హంటర్ ఇల్లు చిక్కిందిమరికొద్ది రోజుల్లో అమెరికా అధ్యక్ష పదవి నుంచి దిగిపోనున్నారు జో బైడెన్. జనవరి 20న ఆయన స్థానంలో ట్రంప్ అధ్యక్షుడిగా రానున్నారు. తాజాగా లాస్ ఏంజెలస్ కార్చిచ్చులో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ నివాసం సైతం కాలి బూడిదైంది. ఈయన నివాసం మాలిబులో ఉంది. ఇక్కడ మంటల తీవ్రత ఎంతగా ఉందంటే.. హంటర్ బైడెన్ ఇంటి ఎదుట నిలిపిన కారు సైతం కాలిపోయిందట.అయితే, బైడెన్ కు మాత్రం కుమారుడి నివాసం దగ్ధం అయిన సంగతి తెలియదట.